సాక్షి అనకాపల్లి

సోమవారం । 29 । ఏప్రిల్ । 2024



డాక్టర్ హానిమన్ జయంత్యుత్సవం

విశాఖ: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్ ఆధ్వర్యంలో డాక్టర్ హానిమన్ జయంతిని నిర్వహించారు.



ఇస్కాన్‌లో ప్రత్యేక పూజలు

విశాఖ: సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో ఆదివారం హరేకృష్ణ, హరేరామ నామస్మరణతో ప్రత్యేక పూజలు చేశారు.

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం 39.5/27.0

తేలికపాటి వర్షాలు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం.. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణం ఉంటుందని ఆర్‌ఏఆర్‌ఎస్ వాతావరణ విభాగం శాస్త్రవేత్త వి.గౌరి తెలిపారు.

మేం నమ్ముతాం నిన్నే జగన్

మత్స్యకారులకు మంచి రోజులు



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో మత్స్యకార భరోసా పథకాన్ని యథా ప్రకారం కొనసాగిస్తానని చెప్పడం మాకెంతో ధైర్యాన్నిచ్చింది. వేట నిషేధ సమయంలో 4 దఫాలు రూ.10 వేలు చొప్పున భృతి కల్పించారు. డీజిల్ రాయితీలిచ్చారు. చంద్రబాబు ఎన్నాళ్లో ఏడిపించి గానీ అరకొరగా ఇచ్చేవారు కాదు. అప్పులతో సతమతమయ్యే వాళ్లం.

– చోడిపల్లి శ్రీనివాసరావు, మత్స్యకారుడు, వెంకటనగరం, పాయకరావుపేట మండలం

డ్రైవర్లకు మేలు



వైఎస్సార్ వాహనమిత్ర వల్ల గత ఐదు సంవత్సరాలల్లో నాకు రూ.50 వేలు జమ అయింది. గతంలో ఏ ప్రభుత్వంలో కూడా ఇటువంటి పథకం లేదు. వాహనం చెడిపోతే అప్పు కోసం పరిగెట్టాల్సిందే. ప్రస్తుత మేనిఫెస్టోలో వాహనమిత్రతోపాటు డ్రైవర్లకు రూ.10 లక్షల ప్రమాద బీమా, వాహనాల కొనుగోలుపై రూ.3 లక్షల వరకు వడ్డీ రాయితీ ప్రకటించారు.

–బల్లంకి అమ్మతల్లినాయుడు, కె.జె.పురం శివారు తెలకలదీవం గ్రామం, మాడుగుల మండలం

రైతుల పక్షపాతి



జగనన్న రైతు భరోసాతోపాటు ఆర్బీకేల ద్వారా ఎన్నో సేవలందిస్తున్నారు. నేను రైతుగా గడిచిన ఐదేళ్లలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు తీసుకున్నాను. ధాన్యం కొనుగోలు చేశారు. తుఫాన్ల వల్ల నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ అందించారు. పాడి పశువులకు వైద్య సేవలు అందుతున్నాయి. ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు వెన్నుదన్నుగా నిలిచింది.

–వేచలపు అప్పలనాయుడు, రైతు, అర్జునగిరి, చీడికాడ

మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి మాట అమలు చేస్తారని నమ్మకం మాకు ఉంది. వైఎస్సార్ చేయూత పథకాన్ని కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ పథకం నా కుటుంబాన్ని ఎంతో ఆదుకుంది. గతంలో నాలుగు విడతల్లో రూ.18,750 చొప్పున 75 వేలు అందించారు. దీంతో నేను చిరు వ్యాపారం చేసుకొని కుటుంబానికి చేదోడువాదోడుగా నిలిచాను. మేనిఫెస్టోలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిన జగన్ బాబుకు రుణపడి ఉంటాం.

–గొర్లి అప్పియ్యమ్మ, మహిళ, ములకలాపల్లి, దేవరాపల్లి

ఎస్సీల హర్షాతిరేకాలు

- అంబేద్కర్, సీఎం జగన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



డా.అంబేద్కర్, సీఎం జగన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ఎస్సీ కాలనీ వాసులు

దేవరాపల్లి : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ,ఎస్టీల సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేయడం పట్ల దేవరాపల్లి మండలం తెనుగుపూడిలో ఎస్సీ వర్గీయులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. తెనుగుపూడిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్, సీఎం జగన్ చిత్రపటాలకు ఆదివారం స్థానిక ఎస్సీ కాలనీ వాసులు క్షీరాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామాల్లో రానున్న ఐదేళ్లలో మొత్తం జనాభాలో 50 శాతం ఎస్సీలు ఉండి, ఎస్సీల జనాభా 500కు పైగా ఉన్న ఆవాసాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పట్ల వారంతా ఆనందం వ్యక్తం చేసి, సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాదిరిగా ఎస్సీ(మాల, మాదిక, రెల్లి) కార్పొరేషన్లు, అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు కల్పన, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను తదితర పలు హామీలను పక్కాగా అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని వారు గుర్తు చేశారు. సీఎం జగన్ హామీలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని వారంతా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాడి సామూలు, పాటిల దేముళ్లు, పాటేల సోమరాజు, రొవ్వల అక్కునాయుడు, పాటేల గణేష్, తాడి ఎర్రిబాబు తదితర ఎస్సీ కాలనీ వాసులు, ఉప సర్పంచ్ కాటిపాం పెదనాయుడు పాల్గొన్నారు.

నేడు చోడవరంలో

సీఎం జగన్ ప్రచారభేరి



- ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తూరు జంక్షన్‌లో బహిరంగ సభ
- సభా ఏర్పాట్లు పరిశీలించిన వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎమ్మెల్యే ధర్మశ్రీ
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీసులు
- ఘన స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు సిద్ధం

సాక్షి, అనకాపల్లి : ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో చేపట్టిన సిద్ధం సభలు విజయవంతమయ్యాయి. ఈనెల 19 నుంచి ప్రారంభమై రెండు రోజుల పాటు జరిగిన మేమంతా బస్సుయాత్ర జన ప్రభంజనంలా సాగింది. ఈ నేపథ్యంలో ఈ నెల 29న సోమవారం చోడవరంలో ప్రచారభేరి మోగించడానికి రానున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు చోడవరం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు సిద్ధమయ్యారు. కొత్తూరు జంక్షన్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభలో పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలనుద్దేశించి సీఎం ప్రసంగించనున్నారు. ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు తాజాగా విడుదల చేసిన నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో గురించి వివరించనున్నారు.

సభా ఏర్పాట్లు పరిశీలించిన వైవీ సుబ్బారెడ్డి

సీఎం బహిరంగ సభ ఏర్పాట్లను ఆదివారం ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ , జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గం పరిశీలకుడు శరగడం చిన అప్పలనాయుడు పరిశీలించారు. చోడవరం సమీపంలో జరుగుతున్న హెలిప్యాడ్ పనులను పరిశీలించి అధికారులకు తగిన సూచనలిచ్చారు.

భారీ బందోబస్తు..

సీఎం వై.ఎస్.జగన్ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నానికే పోలీసు బలగాలు చోడవరం చేరుకున్నాయి. సీఎం పర్యటన రూట్‌ను, బహిరంగ సభ స్థలాన్ని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ పరిశీలించారు. ఇటీవల సీఎం వై.ఎస్.జగన్‌పై జరిగిన హత్యాయత్నం ఘటనను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. అడిషనల్ ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలతో పాటు భారీగా పోలీసు సిబ్బందిని బందోబస్తు విధులకు కేటాయించారు.

నేటి సీఎం పర్యటన ఇలా..

సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం ఉదయం 8.45 గంటలకు తాడేపల్లిలో గల తన నివాసం నుంచి రోడ్డు మార్గం గుండా 9.05 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 9.15 గంటలకు విమానమార్గంలో బయలుదేరి 10.05 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.35 గంటలకు చోడవరం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 10.55 గంటలకు కొత్తూరు జంక్షన్ వద్ద నిర్వహించే బహిరంగ సభ వద్దకు చేరుకుంటారు. 11 గంటల నుంచి 11.45 గంటల వరకూ బహిరంగ సభ జరుగుతోంది. అనంతరం అక్కడ నుంచి బయలుదేరి హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో అంబేద్కర్ జిల్లాకు వెళతారు.

హెలిప్యాడ్ వద్ద బందోబస్తు

చోడవరం : సీఎం పర్యటన కోసం జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో పట్టణంలో మెయిన్‌రోడ్డు పక్కన హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ దగ్గర నుంచి సభావేదిక ప్రదేశంతో పాటు వెంకన్నపాలెం నుంచి నర్సయ్యపేట వరకూ దారిపొడవునా పోలీసు అధికారుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. చెక్‌పోస్టుల్లో ముందస్తు తనిఖీలు నిర్వహిస్తున్నారు. హెలిప్యాడ్ నుంచి సీఎం ప్రత్యేక కాన్వాయ్‌తో నేరుగా రోడ్డు మార్గంలో కొత్తూరు జంక్షన్‌కు చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పార్టీ రీజనల్ ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ధర్మశ్రీ, పార్టీ నియోజకవర్గం పరిశీలకుడు శరగడం చిన అప్పలనాయుడు ఆదివారం పరిశీలించారు. గ్రామాల నుంచి వచ్చే ప్రజలు, అభిమానులు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉదయమే నేరుగా సభాస్థలికి తరలి వచ్చేలా చూడాలని వారు పార్టీ శ్రేణులకు సూచనలు చేశారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకుడు శరగడం చిన అప్పలనాయుడు

వైఎస్సార్ సీపీలోకి జాతీయ క్రికెటర్ కమలాకర్



సీతమ్మధార(విశాఖ ఉత్తర): కాంగ్రెస్ పార్టీలో తనకు అవమానం జరగడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు ఉత్తర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు, జాతీయ క్రికెట్ ఆటగాడు కమలాకర్ తెలిపారు. ఆదివారం గురుద్వార్ దరి ఓ గెస్ట్ హౌస్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర కాంగ్రెస్ టికెట్ తనకు కాకుండా గాజువాకకు చెందిన వ్యక్తికి ఇవ్వడంతో అవమానం తట్టుకోలేక రాజీనామా చేసి సోమవారం వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు వెల్లడించారు. కేకేరాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కేకేరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

ఏపీసెట్‌కు విశాఖలో 79.25 శాతం హాజరు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష ఏపీసెట్–2024కు విశాఖ ప్రాంతీయ కేంద్రం పరిధిలో 79.25 శాతం హాజరు నమోదైంది. విశాఖ ప్రాంతీయ కేంద్రం పరిధిలో 20 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు 9311 అభ్యర్థులు దరఖాస్తు చేయగా.. 7379 మంది హాజరయ్యారు. పరీక్షకు 1932 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏపీసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య జి.ఎం.జె.రాజు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు ఆదివారం ఉదయం సందర్శించారు.

'సాక్షి' మాక్ ఈఏపీసెట్‌కు విశేష స్పందన 8లో

'ఓటర్లను ప్రలోభ పెడుతున్న బీజేపీ అభ్యర్థి రమేష్' 8లో

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు 8లో

బలహీన వర్గాలకు అండగా..

- మళ్లీ సువర్ణపాలన అందించే విధంగా మేనిఫెస్టో రూపకల్పన
- ప్రభుత్వ ఉద్యోగులు సహా అన్ని వర్గాలకు మేలు చేసే ప్రయత్నం
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ, ఎంపీ సత్యవతి



మేనిఫెస్టోను ఆవిష్కరిస్తున్న మలసాల భరత్‌కుమార్, బొడ్డేడ ప్రసాద్, బీవీ సత్యవతి

అనకాపల్లి: ప్రభుత్వ ఉద్యోగులు సహా అన్ని వర్గాల వారికీ మేలు చేకూర్చే విధంగా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను రూపొందించారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, పార్టీ పార్లమెంట్ పరిశీలకురాలు, ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి అన్నారు. స్థానిక రింగ్‌రోడ్డు పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి పాలన సాగించారని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారన్నారు. సామాజిక పింఛన్లు, అమ్మ ఒడి మొత్తం, రైతు భరోసా పెంచుతామని హామీ ఇచ్చారని, నవరత్నాల్లో మిగతా పథకాలన్నీ కొనసాగిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా 17 నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేసి 2,550 మెడికల్ సీట్లు, పీజీ మెడికల్ విద్యార్థులకు మరో 2,735 సీట్లు అందుబాటులోనికి తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. నెలకు రూ.25 వేల కంటే తక్కువ జీతం వచ్చే ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. వ్యవసాయం పెద్దదండగ అన్న చంద్రబాబునాయుడు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. వారి వల్లనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు.

వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ మాట్లాడుతూ.. కొత్త మేనిఫెస్టోలోని అంశాలు రాష్ట్ర ప్రజలకు మళ్లీ సువర్ణపాలన అందించే దిశగా ఉన్నాయన్నారు. బలహీన వర్గాలకు అండగా నిలబడే సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేక టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి పోటీకి దిగాయని, ఓటర్లు విజ్ఞులని, సీఎం పక్షాన నిలబడతారన్నారు. అనంతరం వారు 2024 ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఏడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, రాష్ట్ర వైద్యవిభాగం ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీనరసింహరావు, 80వ వార్డు ఇన్‌చార్జి కొణతాల భాస్కర్, పార్టీ సీనియర్ నాయకుడు ఆదారి కిషోర్, కలగ గున్నయ్య నాయుడు, కొణతాల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చేయదగినవే మేనిఫెస్టోలో పెట్టారు..

- మరింత సంక్షేమం అందించే దిశగా నవరత్నాలు
- వైఎస్ జగన్ పాలనలో బీసీలకు సముచిత ప్రాధాన్యం
- వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి




యాదవుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

నక్కపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోను పవిత్రంగా భావిస్తారని, తూచా తప్పకుండా పాటిస్తారని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో సారిపల్లి పాలెం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి అధ్యక్షతన నియోజకవర్గస్థాయి యాదవ సామాజికవర్గ ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. చేయదగినవే మేనిఫెస్టోలో పొందుపరిచారని, చంద్రబాబులా అబద్ధాలు చెప్పడం జగన్ నైజం కాదన్నారు. నవరత్నాలతో పాటు ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ మరో ఐదేళ్లు కొనసాగించాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2019, 2024 మేనిఫెస్టోలు రెండూ పార్టీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని, గతంలో ప్రకటించిన హామీలు నెరవేర్చామా లేదా అనేది తనిఖీ చేసుకోవచ్చన్నారు. మంచి చేశానని అనిపిస్తేనే తమకు ఓటేయాలని జగనన్న ధైర్యంగా చెబుతున్నారన్నారు. అలా చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రజలు ఆలోచించాలన్నారు. బీసీలంటే వైఎస్సార్ సీపీకి వెన్నెముకలాంటి వారని సీఎం జగన్ భావిస్తారని. అందుకే రాజకీయ పదవుల్లో వారికి సముచిత స్థానం కల్పించారన్నారు. యాదవుల్లో ఇద్దరిని రాజ్యసభకు పంపించారని, ఇద్దరికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చి, ఇద్దరిని మంత్రులు చేశారన్నారు. ఈ ఎన్నికల్లో ఇద్దరికి లోక్‌సభ సీట్లు, పదుగురికి ఎమ్మెల్యే సీట్లిచ్చారన్నారు. పాయకరావుపేట ఎమ్మెల్యేగా కంబాల జోగులును, అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడిని గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో ఎంపీ బాబూరావు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందు, యాదవ సంఘ రాష్ట్ర నాయకులు వెంగళరావు యాదవ్, అల్లు రాజబాబు, చంద్రశేఖర్ యాదవ్, విశాఖ మేయర్ హరికుమారి భర్త శ్రీనివాసరావు యాదవ్, లొడగల చంద్రరావు, యలమంచిలి తాతబాబు, గొర్ల బాబూరావు, ఇసరపు తాతారావు, సింహాద్రి యాదవ్, సర్పంచ్‌లు నర్సింహమూర్తి, శ్రీను, నాగ అప్పలరాజు, గొర్ల గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రశాంత నిర్వహణకు పటిష్ట బందోబస్తు


- ముందుగానే పాత నేరస్తులను అరెస్టు చేయాలి
- రాష్ట్ర ఎన్నికల పోలీస్ పరిశీలకుడు దీపక్ మిశ్రా




పోలీస్ అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల పోలీస్ పరిశీలకుడు దీపక్‌మిశ్రా, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

తుమ్మపాల: జిల్లాలో సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి, జిల్లా ఎన్నికల పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిర్వాహణ ప్రక్రియలో చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వొద్దన్నారు. ఈవీఎంల భద్రత, రవాణా వంటివి తప్పకుండా వీడియో తీయాలన్నారు. ముందస్తుగా చేపట్టిన పనుల పరిశీలనతోపాటు తనిఖీలు చేసుకోవాలన్నారు. బూత్ స్థాయి నుంచి పోలింగ్ నిర్వహణ, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చెక్ చేసుకోవాలన్నారు. ఎన్నికల ముగిసే వరకు లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌కు ముందు రోజు పోలింగ్ తర్వాత రోజు మరింత జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ఈవీఎంల తరలింపు నుంచి తిరిగి స్ట్రాంగ్ రూమ్‌కు వచ్చే వరకు పూర్తి వీడియో తీయాలన్నారు. పాత నేరస్తులను ముందుగానే అరెస్టు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా లోతైన నిఘా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా), ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే వార్తలను పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ ఉండాలన్నారు. ఈ క్రమంలో జిల్లా నైసర్గిక స్వరూపం, రూట్ మ్యాప్, మండలాలు, నియోజకవర్గాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలతోపాటు ఓటర్ల వివరాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి వివరించారు. ఎస్పీ కేవీ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో బందోబస్తు, సీజ్ చేసిన నిషేధిత మాదకద్రవ్యాలు, అక్రమ సొమ్ము వివరాలను తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీజీపీ లా అండ్ ఆర్డర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, విశాఖపట్నం రేంజ్ డీఐజీ విశాల్ గున్ని, జిల్లా ఎన్నికల పరిశీలకులు దల్జిత్ సింగ్ మాంగట్, డాక్టర్ రాకేష్ కుమార్ కె, మోహన్ ఎం దహిసర్, అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, డీఆర్వో బి.దయానిధి, వివిధ ఎన్నికల కమిటీల నోడల్ అధికారులు జి.వి.లక్ష్మి, సత్యనారాయణ, కె.వి.ఎల్.ఎస్ కుమార్, డీఎస్పీలు జి.ఆర్.ఆర్. మోహన్, ఎం.ఉపేంద్రబాబు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సుపరిపాలనతో రాష్ట్రం సుభిక్షం



పాతవలసలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు



కొత్తభూమిలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, ఈర్లె అనురాధ

- 99 శాతం హామీలు నెరవేర్చిన సీఎం జగన్
- మాడుగులను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దాను
- వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు
- కె.కోటపాడు మండలంలో 13 గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

కె.కోటపాడు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులతో ప్రజలకు సుపరిపాలన అందించారని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలో లంకవానిపాలెం, పిండ్రంగి, కొత్తభూమి, శృంగవరం, మర్రివలస, గొట్లాం, పాతవలస, సూదివలస, చంద్రయ్యపేట, కె.సంతపాలెం, కింతాడ, ఆర్లి, చింతపాలెం గ్రామాల్లో ఆదివారం ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రచార వాహనంపై ప్రజలనుద్దేశించి ఎంపీ అభ్యర్థి బూడి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలన స్వర్ణయుగమన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మాడుగుల నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారన్నారు. ఇవే హామీలను యథావిధిగా కొనసాగిస్తూ తాజాగా మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు అమలు చేయలేని హామీలను ప్రజలకు చెప్పి మోసం చేశారని విమర్శించారు. మరలా ఇప్పుడు మోసపూరిత హామీలతో ప్రజల వద్దకు వస్తున్నాడని, ఆయన మాటలను విశ్వసించవద్దని కోరారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధిలో సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తానన్నారు. కడపకు చెందిన సీఎం రమేష్‌కు అనకాపల్లి పార్లమెంట్ నుంచి పోటీ చేస్తున్నాడన్నారు. డబ్బు సంచులతో వచ్చి అందరికి అందుబాటులో ఉండని అయనకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ మాట్లాడుతూ తనకు సీఎం జగన్ అవకాశాన్ని కల్పించారన్నారు. తండ్రి ముత్యాలనాయుడు స్ఫూర్తితో మీలో ఒక కుటుంబ సభ్యురాలిగా ఉంటానన్నారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుంటానని పేర్కొన్నారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, దేవరాపల్లి మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, వైస్ ఎంపీపీలు రొంగలి సూర్యనారాయణ, లెక్కల గోపి పాల్గొన్నారు.

ప్రచార పర్వం



ఇదే మా హామీ పత్రం : నర్సీపట్నం 15వ వార్డులో మహిళలకు కరపత్రం అందజేసి ఓటు వేయమని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే గణేష్



అవ్వాతాతలకు అండగా.. : సీఎం జగన్ పాలనలోనే అవ్వాతాతలకు మేలు జరుగుతుందని కె.కోటపాడు మండలం శృంగవరంలో తెలియజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ



అన్నా.. ఓటెయ్యండి : తుమ్మపాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి కనిశెట్టి సురేష్‌బాబు



బడుగుల 'ఫ్యాన్' పార్టీ: ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెంలో జాలరి బుట్ట ధరించి ఓటు అడుగుతున్న కంబాల జోగులు



అక్కచెల్లెళ్లకు అండ : అక్కాచెల్లెమ్మలకు అండగా ఉండే వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెంలో మహిళలను కోరుతున్న ఎంపీ గొల్ల బాబూరావు



మీ సంక్షేమానికి మాదీ హామీ : తనను గెలిపిస్తే మీ సంక్షేమానికి కృషి చేస్తానని అచ్చెర్లలో ఉపాధి హామీ పథకం కూలీలకు హామీ ఇస్తున్న అనకాపల్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్



అమ్మా ఓటెయ్యండి : అనకాపల్లి 82వ వార్డు శ్రీరామ్‌నగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి సూదికొండ మాణిక్యాలరావు

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



అచ్యుతాపురం మండలంలో వైఎస్సార్ సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కన్నబాబు రాజు



ఎమ్మెల్యే కన్నబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరిన టీడీపీ,జనసేన కార్యకర్తలు



రేవుపోలవరం లో వైఎస్సార్‌సీపీ లో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



బంగారమ్మపాలెంలో పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న కంబాల జోగులు

అచ్యుతాపురం: ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇతర పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుతున్నారు. అచ్యుతాపురం మండలంలోని వెదురువాడ పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ,జనసేన కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే కన్నబాబు రాజు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీరా హరీష్, సీరా సన్యాసినాయుడు, పంచదార్ల సాయిరాం, రేఖ నరేంద్ర, కారుకుండి మురళీ, కారుకుండి భాను ప్రసాద్, సీరా సతీష్, కిల్లంపల్లి శేఖర్, కిల్లాడి ప్రసాద్,మొల్లి దినకర్, మొల్లి గురవయ్య, అల్లం బుర్రయ్యలకు చెందిన 20 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలోకి చేరారు.డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, పార్టీ నాయకులు గంగూలి శ్రీను,పంచదార్ల చిన్నారావు,పుర్రె సన్యాసిరావు,చేకూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

దోసూరు,హరిపాలెంలలో..

అచ్యుతాపురం మండలంలోని దోసూరు,హరిపాలెంలలో టీడీపీ,జనసేనల నుంచి పలువురు నాయకులు ఆదివారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. జనసేనకు చెందిన సర్మాల స్వామి నాయుడు, టీడీపీకి చెందిన జనపరెడ్డి నగేశ్, గండి రాజారావు, పెంటకోట రాము, మారిసెట్టి కృష్ణ వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సర్మాల కుమార్, మారిసెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: మండలంలోని రేవుపోలవరం, బంగారమ్మపాలెం గ్రామాల నుంచి పలువురు టీడీపీ, జనసేన నాయకులు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రేవుపోలవరం గ్రామంలో జనసేన, టీడీపీ నుంచి దావీద్, మణికంఠ, రాజు, నానాజీ, వెంకటేష్ ,ప్రకాష్, మాధవరావు, దుంగా బంగారరావు తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు.బంగారమ్మపాలెం కారే సూర్య ప్రకాష్‌రావు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బొలిశెట్టి గోవిందరావు, ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, జెడ్పీటీసీ కాకర దేవి, సర్పంచ్‌లు మల్లే లోవరాజు, చోడిపల్లి గోవిందు, మైలపల్లి శ్రీనివాసరావు,నాయకుల గనగళ్ల రాజేష్,అప్పలరాజు తదితరులున్నారు.

చోడవరంలో...

చోడవరం: టీడీపీ, జనసేనల నుంచి పలువురు యువకులు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేశారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు శరగడం చినఅప్పలనాయుడు సమక్షంలో వీరంతా పార్టీలో ఆదివారం చేరారు. చోడవరం పార్టీ కార్యాలయంలో వారందరికీ ధర్మశ్రీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

చోడవరం, భోగాపురం గ్రామాలకు చెందిన 30మంది యువకులు వారి కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. భోగాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు సరిపా గంగరాజు ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ అడారి సూరిబాబుతోపాటు జనసేన, టీడీపీకి చెందిన చిలకపల్లి అప్పలనాయుడు, పాలిమేర రామసూరి, బుద్ద అప్పలనాయుడు, పాలిమేర జగదీష్, బుద్ధ కిరీటి, అడారి మహేష్, దొడ్డి రవికుమార్, అడారి తారకేష్, సూరిశెట్టి సురేష్, వెలగ గణేష్, పాలిమేర అప్పలనాయుడు వైఎస్సార్‌సీపీలో చేరారు. చోడవరానికి చెందిన సీహెచ్ సాగర్, వి.శివతోపాటు మరి కొంతమంది యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు.



టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పార్టీ పరిశీలకుడు శరగడం చినఅప్పలనాయుడు

420 కిలోల గంజాయి స్వాధీనం

జి.మాడుగుల:తరలించేందుకు సిద్ధంచేస్తున్న 420కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఐదుగురిని అరెస్టుచేసినట్టు సీఐ రమేష్,ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. పాలమామిడి పంచాయతీ పెదపాడుకు చెందిన పాంగి పెద్దబ్బాయి, పాంగి శివయ్య, పాంగి సుబ్బారావు, పాంగి వెంకటరావు, పాంగి రాము అరెస్టు చేసినట్టు వారు తెలిపారు.

అడ్డగోలుగా విమర్శిస్తే సహించం

- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: విమర్శలు చేస్తే ఓట్లు వస్తాయన్న భ్రమలో అయ్యన్న పాత్రుడు, ఆయన కుమారుడు విజయ్ ఉన్నారని, వైఎస్సార్‌సీపీ నాయకులపై అడ్డగోలుగా విమర్శలు చేస్తే సహించబోమని ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ హెచ్చరించారు. మున్సిపాలిటీ 15వ వార్డులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బొల్లిదొరతో కలిసి ఆదివారం ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమర్శలు చేస్తే ప్రతి విమర్శలు తప్పవన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆర్లిలోవకు ఇప్పుడు రోడ్డు వేస్తున్నారన్న అయ్యన్నపాత్రుడు విమర్శలను ఎమ్మెల్యే తిప్పికొట్టారు. మంత్రిగా పని చేసిన అయ్యన్నపాత్రుడు అటవీ క్లియరెన్స్ తీసుకురావడంలో చేతకాక చేతులెత్తేశారని చెప్పారు. ఆ ప్రాంత ప్రజల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని తాను రోడ్డు విస్తరణకు అనుమతులు తీసుకువచ్చానని తెలిపారు అయ్యన్నపాత్రుడు, గొలుగొండ మండల టీడీపీ నాయకులు రోడ్డు విస్తరణను అడ్డుకునేందుకు యత్నించడంతో నిర్మాణం ఆలస్యమైందన్నారు. పది రోజుల్లో రోడ్డు విస్తరణ పనులు పూర్తి అవుతాయని చెప్పారు. రూ.20 కోట్లకు ఎంపీ టిక్కెట్ అమ్ముకున్న అయ్యన్నపాత్రుడు, కొడుకు విజయ్ మమ్మల్ని విమర్శించడానికి సరిపోరన్నారు. రూ.20 కోట్లు తీసుకుని సీఎం రమేష్‌కు తండ్రి, కొడుకులు వంగి వంగి దండలు పెడుతున్నారని విమర్శించారు. ఐదేళ్ల కాలంలో తాము చేసిన సంక్షేమం, అభివృద్ధి చూసి ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ తదితరులు పాల్గొన్నారు.

నీతి, నిజాయితీ వ్యక్తులనే ఎన్నుకోవాలి

- ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్



సందీప్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చలసాని శ్రీనివాస్

అనకాపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన అభ్యర్థులు ఏ పార్టీ వారైనా, స్వతంత్రులైనా ఎన్నుకోవాలని ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక మెయిన్‌రోడ్డు దిశ పోలీస్ స్టేషన్ సమీపంలో సమైక్యాంధ్ర కోసం ప్రాణత్యాగం చేసిన విద్యార్థి తుమ్మి సందీప్ విగ్రహానికి ఆదివారం ఆయన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం కోసం ఎందరో ఆత్మార్పణం చేసిన వారిని దృష్టిలో పెట్టుకుని ఏపీ ప్రత్యేక హోదా, విభజన హామీలు, ఆంధ్రుల హక్కుల కోసం పోరాడాలని కోరారు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పాదుషా వద్ద తాకట్టు పెట్టవద్దని, అలా చేస్తే బలిదానం చేసిన సందీప్ లాంటి వారి ఆత్మలు క్షోభిస్తాయన్నారు. భావితరాలకు అత్యవసరమైన ప్రత్యేక హోదా, విభజన హామీలు విషయంలో రాష్ట్రానికి ద్రోహం చేయొద్దన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, నిజాయితీ ఉన్న వాళ్లకే ఓట్లు వేయాలన్నారు. ప్రత్యేక హోదా సాధన సమితి ప్రతినిధి కనిసెట్టి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి



మృతి చెందిన గుర్తు తెలియని వృద్ధురాలు

పాయకరావుపేట : పట్టణంలో జగతా హోటల్ ఎదురుగా వున్న వినాయకుడి గుడి వద్ద సిమెంట్ బల్లపై సుమారు 70 ఏళ్ల వయసు గల వృద్ధురాలు మృతి చెందినట్టు ఎస్ఐ బి.జోగారావు తెలిపారు. వినాయకుడి గుడి బల్లపై ఉదయం 7 గంటలకు వృద్ధురాలు కూర్చొని దాహంగా ఉందని చెప్పడంతో పూజారి ఆమెకు మంచి నీళ్లు ఇచ్చినట్టు తెలిపారు. సాయంత్రం వరకు కూడా ఆమె అదే సిమెంట్ బల్లపై పడుకుని ఉండిపోవడంతో ఎండకు తట్టుకోలేక, లేదా అనారోగ్యం కారణంగా చనిపోయి ఉండవచ్చునని పూజారి శివబాబు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. మృతదేహాన్ని నక్కపల్లి ఆస్పత్రి మార్చురీకి తరలించామని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఓటర్లను ప్రలోభపెడుతున్న బీజేపీ అభ్యర్థి రమేష్

- ఆయన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలి
- సీపీఎం డిమాండ్
- జిల్లా వాసులకు ఇంగ్లీష్, హిందీ రాదని హేళన చేస్తున్న సీఎం రమేష్‌కు ఓటర్లు బుద్ధి చెప్పాలని పిలుపు



దొడ్డిరామునాయుడు భవనంలో మాట్లాడుతున్న గంటా శ్రీరామ్

అనకాపల్లి : పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్ ఇంటింటికీ కమలం గుర్తు, కీ–చైన్ ఇస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, దీనిపై ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు తీసుకొని ఆయన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని సిపిఎం మండలం పార్టీ కార్యదర్శి గంటా శ్రీరామ్ అన్నారు. స్థానిక దొడ్డిరామునాయుడు భవనంలో ఆదివారం పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకులను దోపిడీ చేస్తున్న సీఎం రమేష్ ఆ డబ్బులతో ఓటర్లకు నగదు, మద్యం, కానుకలు, స్వీట్ బాక్సులు అందిస్తూ, కులాల పేర్లతో సమావేశం నిర్వహించి చీరలను, పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. వివిధ కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేసి కులం, మతం పేరుతో ప్రచారం చేస్తూ ఈ ప్రాంతంలో లేని కొత్త సంప్రదాయాన్ని తీసుకొస్తున్న బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రశాంతంగా ఉండే ఉత్తరాంధ్ర ప్రాంతంలో కుల, మత విద్వేషాలను సృష్టించి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జిల్లా ప్రజలకు ఇంగ్లీష్, హిందీ మాట్లాడడం రాదని హేళన చేస్తూ ఈ ప్రాంత ప్రజానీకాన్ని తీవ్రంగా అవమానిస్తున్న సీఎం రమేష్ కి ఓటర్లు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కాళ్ళ తేలయ్యబాబు, బోప్పే ఉమామహేశ్వరరావు, బుగిడి నూక అప్పారావు పాల్గొన్నారు.

'సాక్షి' మాక్ ఈఏపీసెట్‌కు విశేష స్పందన



వివిధ ల్యాబ్‌లలో ఆన్‌లైన్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

తగరపువలస: సాక్షి మీడియా గ్రూప్, ఐసీఎఫ్ఏఐ విశ్వ విద్యాలయం సంయుక్తంగా శని, ఆదివారాల్లో నిర్వహించిన సాక్షి మాక్ ఏపీఈఏపీసెట్–2024కు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఆనందపురం మండలం కౌంట్యాం ఎస్ఎస్ఆర్‌ఐటీకి చెందిన ల్యాబ్‌ల్లో ఆన్‌లైన్‌లో జరిగిన సాక్షి మాక్ టెస్టులో శ్రీ చైతన్య, శ్రీవిశ్వ తదితర విద్యాసంస్థల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మాక్ టెస్టు వల్ల తాము ఎంత వరకు చదువుకున్నాం.. ఏఏ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి.. ఏ ప్రశ్నలకు ముందుగా జవాబు రాయాలి.. పరీక్షను ఎదుర్కొనే విధానం.. సమయపాలన వంటి అంశాలపై అవగాహన కలిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన పరీక్షను ఎస్ఎస్ఆర్ఐటీ ప్రిన్సిపాల్ ఎస్.శంభుప్రసాద్, పర్యవేక్షకులు చందు, శ్రీ చైతన్య, శ్రీ విశ్వ ప్రతినిధులు సురేష్, పి.సూర్యనారాయణ తదితరులు పర్యవేక్షించారు.

ఆందోళన దూరమైంది



ఏపీఈఏపీసెట్ మాక్ పరీక్ష రాయడం వల్ల నాలో ఆందోళన దూరమైంది. సహజంగా ఆన్‌లైన్ పరీక్షలు ఎదుర్కొనే విద్యార్థులు ఒత్తిడికి గురవుతుంటారు. ఈ పరీక్ష కారణంగా ఒత్తిడి నుంచి దూరం కావడం ఎలాగో కిటుకు తెలిసింది. ఇప్పుడు మెయిన్ పరీక్షను ఉత్సాహంగా ఎదుర్కొంటా.

– ఎం.యామిని, ఎలమంచిలి

పరీక్షపై అవగాహన పెరిగింది



ఏపీఈఏపీసెట్ రాసే విధానంపై పూర్తిగా అవగాహన కలిగింది. మాక్ టెస్ట్ నిర్వహించిన సాక్షి మీడియా గ్రూప్, ఐసీఎఫ్ఏఐ విశ్వవిద్యాలయం వారికి ధన్యవాదాలు. పరీక్షలో ఆందోళన చెందకుండా నాలాంటి విద్యార్థులకు ఇలాంటి మాక్ టెస్టులు దోహదపడతాయి.

– బి.చరణ్, మాడుగుల


సమయపాలనపై అవగాహన



ఏపీఈఏపీసెట్ మాక్ పరీక్ష రాయడం వల్ల సమయపాలనపై అవగాహన పెరిగింది. ఏ విభాగానికి ఎంత సమయం కేటాయించాలో తెలిసింది. ఇలాంటి పరీక్షలు తరచూ అన్ని పోటీ పరీక్షలకు నిర్వహిస్తే బాగుంటుంది. నిర్వాహకులకు కృతజ్ఞతలు.

– ఎం.జోషిత, సబ్బవరం

ఎంతో వ్యత్యాసం కనిపించింది



ఇంటర్మీడియట్‌లో నాకు మంచి మార్కులే వచ్చాయి. ఏపీఈఏపీసెట్‌కు ప్రిపేరవుతూ ఎన్నో మోడల్ పేపర్లు ఆన్సర్ చేశాను. సాక్షి మాక్ టెస్టు చాలా డిఫరెంట్‌గా ఉంది. సిలబస్ పార్టు బాగా కవర్ చేశారు.

– ఎ.హర్షిత, కోల్‌కత్తా

కొండంత ధీమా కలిగింది..



మాక్ టెస్ట్ నిర్వహణ చాలా బాగుంది. ఈ పరీక్ష రాయడం వల్ల నాలో కొండంత ధీమా కలిగింది. ఇప్పుడు ఏపీఈఏపీసెట్‌ను ఎదుర్కోగలను. మంచి ర్యాంకు సాధించగలనని భరోసా ఏర్పడింది.

– ఆర్.రోషిణి, విజయనగరం

మంచి తోడ్పాటు



ఏపీఈఏపీసెట్‌ను ధైర్యంగా ఎదుర్కోగల సత్తా సాక్షి మాక్ టెస్టు ద్వారా లభించింది. నాలాంటి ఎందరో విద్యార్థులకు వీలుగా మాక్ టెస్ట్ నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు. పరీక్ష ఎలా ఉంటుందో ముందే తెలుసుకోగలం.

– పి.రవిశంకర్, బొబ్బిలి

క్లుప్తంగా

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



సీతారాముల ఆలయంలో భక్తులు

మునగపాక: మండలంలోని నారాయుడు పాలెం గ్రామంలో ఆదివారం సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు హోమం జరిపారు. సీతారాములను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు.

250 మందికి నేత్ర వైద్య పరీక్షలు



శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

అచ్యుతాపురం: బ్రాండిక్స్ అపెరల్ సిటీలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 250 మందికి పరీక్షలు నిర్వహించారు. 182 మంది ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేసి, 92 మందికి మందులు అందజేశారు. 20 మందికి క్యాటరాక్ట్ సర్జరీ చేయాలని సూచించారు. బ్రాండిక్స్ భారత భాగస్వామి కంటి బాధితులతో మాట్లాడారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అనకాపల్లి: పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం 8 నుంచి 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు ఆశాఖ ఈఈ కె.రాజశేఖర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. డి-1 సెక్షన్ పరిధిలో భీమునిగుమ్మం ఏరియా, నూకాంబిక కోల్డ్‌స్టోరేజ్ ఏరియా, సాయినగర్, ఆర్ఎఆర్ఎస్ ఏరియా, డి-2 సెక్షన్ పరిధిలో సంతబయలు, పెద్దనెయ్యిలవీధి, చిన్నరామస్వామి ఆలయం ఏరియా, కత్రివారి వీధి, దాసరిగెడ్డ రోడ్డు, పెదరామస్వామి ఆలయం ఏరియాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు.

యలమంచిలిలో..

యలమమంచిలి రూరల్: నర్సింగబిల్లి 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రం మెలిపాక 11కేవీ ఫీడర్ పరిధిలో సోమవారం 5 గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అనకాపల్లి ఏపీఈపీడీసీఎల్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మెలిపాక, యాదగిరిపాలెం, తురంగలపాలెం, జంపపాలెం గ్రామాలతో పాటు చూచుకొండ పరిధిలో వ్యవసాయ మోటార్లకు సోమవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆయన తెలిపారు. విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల్లో భాగంగా చెట్ల కొమ్మలు తొలగించనున్నట్టు పేర్కొన్నారు. దీని కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులంతా గమనించి తమ శాఖకు సహకరించాలన్నారు.

కశింకోటలో..

కశింకోట: మండలంలోని కన్నూరుపాలెం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.రామకృష్ణ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కన్నూరుపాలెం, ఈద, చెరకాం, సుందరయ్యపేట, జి.భీమవరం, అచ్చెర్ల, మోసయ్యపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

అనకాపల్లి సినిమాలు

ప్రాజెక్టు	: రాజా
పారిజాత పర్వం	: సత్యనారాయణస్క్రీన్-1
టెనెంట్	: సత్యనారాయణస్క్రీన్-2
గీతాంజలి	: షిర్డీసాయి
ఫ్యామిలీ స్టార్	: పర్తిసాయి
రత్నం	: వెంకటేశ్వర
పారిజాత పర్వం	: శ్రీసత్య
టిల్లు-2	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 55 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-8 యూనిట్లు, బి పాజిటివ్-25 యూనిట్లు, ఒ పాజిటివ్-20 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్ల శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (ఫోన్ నంబర్ 9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఆదివారం 206 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 183 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ (ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.

వర్గపోరుతో టీడీపీ... జనంలో వైఎస్సార్‌సీపీ

- నిత్యం ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే కన్నబాబు
- సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం
- మొక్కుబడిగా టీడీపీ కార్యక్రమాలు
- ప్రజా సమస్యలు కంటే వర్గపోరుకు ప్రాధాన్యం

యలమంచిలి నియోజకవర్గంలో ఈ ఐదేళ్లు వర్గపోరుతో టీడీపీ సతమతమవగా, వైఎస్సార్‌సీపీ నేతలు నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు, వైఎస్సార్‌సీపీ నేతలు మారుమూల గ్రామాల్లో సైతం విస్తృతంగా పర్యటించి, ప్రజలతో మమేకమయ్యారు. వారితో అనుబంధాన్ని పెంచుకున్నారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించారు. టీడీపీ చేపట్టిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ తదితర కార్యక్రమాలు ప్రచారానికే పరిమితమయ్యాయి. పార్టీ నేతలు కూడా ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిన వీరు వర్గ పోరుకు ప్రాధాన్యమిచ్చారు.

అచ్యుతాపురం : ఒకప్పుడు ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థి తన ఆఫీసులోనో, అసెంబ్లీలోనూ దొరికే వారు. మళ్లీ ఎన్నికలు వచ్చే వరకూ అభినందన సభల్లోనూ, కొద్ది పాటి కార్యక్రమాల్లో దర్శనం ఇచ్చేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ ఆదేశాల మేరకు గెలిచిన తర్వాత కూడా గ్రామాల్లో కలియతిరుగుతూ ప్రజల యోగక్షేమాలు, సంక్షేమ పథకాల అమలు తీరు గురించి ఆరా తీయడం బహుశా నూతన అధ్యాయంగా భావించవచ్చు. యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో 164 గ్రామాల్లో పర్యటించారు. 54,400 గడపలు తిరిగి ప్రతి ఒక్కరి సమస్యను విని సానుకూలంగా స్పందించారు. సుమారు 19 కోట్ల నిధులను కేటాయించి స్థానిక సమస్యలను పరిష్కరించారు.

సమస్యల పరిష్కారం ఇలా..

- నియోజక వర్గంలో ప్రధాన సమస్య అయిన అచ్యుతాపురం-అనకాపల్లి రహదారి మరమ్మతు

నియోజకవర్గం : యలమంచిలి		
మండలాలు : యలమంచిలి మున్సిపాలిటీ, యలమంచిలి మండలం, రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక		
గ్రామ పంచాయితీలు	:	98
వార్డులు	:	13
గ్రామాలు	:	164
గ్రామ సచివాలయాలు	:	72
వార్డు సచివాలయాలు	:	13

పనుల మంజూరు చేయించారు. పనుల నిర్వహణను ఎమ్మెల్యే స్వయంగా పర్యవేక్షించారు. ప్రస్తుతం పనులు జోరుగా సాగుతున్నాయి. ఇది యాభై గ్రామాలకు సంబంధించిన సమస్య. దీనికి తోడు సెజ్ వాహనాలు సైతం రోజూ ఇదే మార్గంలో వెళ్తుంటాయి.

- మునగపాక-పెదపాడు-కొంకోట రహదారుల్లో స్థానికుల వినతి మేరకు అనుసంధానం చేయించారు.
- మునగపాక-రాజుపేట రోడ్డును మరమ్మతులు చేయించేందుకు నిధులు మంజూరు చేయించడంతో పాటు పనులు పూర్తి అయ్యాయి.
- యలమంచిలిలో దీర్ఘకాలిక సమస్య అయిన ఫ్లై ఓవర్ పనుల్ని పూర్తి చేయించి ప్రారంభించారు.



అచ్యుతాపురం మండలం దుప్పితూరులో గడప గడపకు మన ప్రభుత్వంలో నవరత్నాల అందాయా లేదా అని లబ్ధిదారుని అడుగుతున్న ఎమ్మెల్యే కన్నబాబు రాజు (ఫైల్)

సాక్షి పరిశీలన



గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.10 లక్షలతో మునగపాక మండలం అరబుపాలెంలో నిర్మించిన రహదారి



యలమంచిలిలో అభివృద్ధి చేసిన చెరువు

టీడీపీ చేపట్టిన బాబూ ష్యూరిటీ...భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నియోజకవర్గంలో తూతూ మంత్రంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని పార్టీ నేతలు కలిసికట్టుగా నిర్వహించిన సందర్భాలు లేవు. గ్రూపు రాజకీయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం, వర్గపోరులో తలమునకలవడంతో ప్రజా సమస్యలు తెలుసుకునే తీరికే వారికి లేకుండా పోయింది. టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావు ఎంత సేపు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కాలయాపన ధోరణి ప్రదర్శించారు. అచ్యుతాపురం-అనకాపల్లి రహదారి గురించి నిత్యం రాద్ధాంతం చేసిన విపక్షాలకు ఇప్పుడు జరుగుతున్న పనులు చూసి ఏ మాత్రం మింగుడు పడడం లేదు.

వైఎస్సార్ సీపీ చేపట్టిన కార్యక్రమం : గడప గడపకు మన ప్రభుత్వం		
సందర్శించిన గ్రామాలు	:	164
వార్డులు	:	13
మమేకం అయిన గడపలు	:	55,400
గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా కేటాయించిన నిధులు	:	19 కోట్లు

టీడీపీలో చేపట్టిన కార్యక్రమాలు : బాబూ షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ

తెలుసుకున్న సమస్యలు: వర్గపోరు కారణంగా ప్రజలతో మమేకానికి దూరం

ఫలితం : మొక్కుబడిగా కార్యక్రమం

కార్యక్రమం తీరు: టీడీపీ యలమంచిలి సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావుతో ఆ పార్టీకి చెందిన పలువురు విభేదించారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన టీడీపీ నేతలు గ్రూపులుగా విడిపోయి, వర్గపోరులో తలమునకలయ్యారు.

- పూడిమడక ఫిషింగ్ హార్బర్‌కు సంబంధించి రహదారి పనుల్ని ప్రారంభించారు.
- కొండకర్ల ఆవలో పర్యాటకుల సౌకర్యార్థం ఎంపీ సత్యవతి సహకారంతో ఫైబర్ జెట్టీ నిర్మాణానికి చొరవ చూపించారు.
- ఏషియన్ పెయింట్స్ సహకారంతో అచ్యుతాపురం, మునగపాక మండలాల్లో చెరువులను తవ్వించి సాగునీటి వనరులను మెరుగుపరిచారు.
- యలమంచిలిలో చెరువుల అభివృద్ధి, అగ్రి ల్యాబ్‌కు కోటి రూపాయిల నిధులు, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో పాటు, పనులు పూర్తి చేయించారు.
- సెజ్ పునరావాల కాలనీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు.

ముమ్మరంగా ప్రచారం



వృద్ధుడికి కరపత్రం అందజేసి వైఎస్సార్‌సీపీకి ఓటువేయాలని కోరుతున్న సుకుమారవర్మ



దిమిలిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత మురళీకృష్ణ తదితరులు



మునగపాకలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



తోటాడలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మళ్లవరం పంచాయతీ పరిధిలో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ప్రచారం చేస్తున్న నాయికులు



మర్రిబందలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్

రాంబిల్లి: సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే జగనన్నను సీఎంగా మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి.రమణమూర్తిరాజు తనయుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ(తేజ) కోరారు. ఆదివారం ఆయన కొండవారపాలెం, గొరపూడి తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రమణమూర్తి రాజు(కన్నబాబు)ను, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ఇంటి వద్దకే పథకాలు అందాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ దూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

దిమిలిలో ..

దిమిలిలో ఆదివారం రాత్రి వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేత నగిరెడ్డి మురళీకృష్ణ, సర్పంచ్ బంగారు చిలుకుల ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా కన్నబాబును, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి, వలంటీర్లు ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందిస్తున్న జగనన్నకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు డబ్బీరు కామేశ్వర రావు, గేదెల శ్రీను, శేఖరమంత్రి శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్ నగిరెడ్డి మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి కోరారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, యు.వి. రమణమూర్తిరాజుల విజయం కోరుతూ మునగపాక, గవర్ల అనకాపల్లి తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ పాలిమేర గణేష్, మాజీ జెడ్పీటీసీ మళ్ల సంజీవరావు, సర్పంచ్‌లు దిమ్మల అప్పారావు, దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, కాండ్రేగుల వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు ఆడారి కాశిబాబు, పిల్లి అప్పారావు, షేక్ ఇస్మాయిల్, మళ్ల ఈశ్వరరావు బొడ్డేడ మహేష్ ఎంఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత అందిరిపైనా ఉందని మళ్లవరం సచివాలయ కన్వీనర్ పిన్నమరాజు రాజ్ అన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబు రాజు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడిని గెలిపించాలని కోరుతూ ఆమె నరేంద్రపురంలో ఇంటింటికీ వెళ్లి ఆదివారం ప్రచారం చేశారు.

యలమంచిలి: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరోసారి సీఎంగా జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. మండలంలోని మర్రిబందలో ఆయన ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి. రమణమూర్తిరాజులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. విద్యా, ఉద్యోగం, ఆరోగ్యం, వ్యవసాయానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని, అవినీతికి ఆస్కారం లేకుండా నిష్పక్షపాతంగా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, యలమంచిలి మండల వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, యర్రవరం కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణమండపం కోసం ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌కు వినతి



ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గాయత్రి బ్రాహ్మణ సంఘం సభ్యులు

అనకాపల్లి: బ్రాహ్మణులు వివాహాదిశుభ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా అనకాపల్లి పట్టణంలో కల్యాణమండపాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌కు స్థానిక రింగ్‌రోడ్డు పార్టీకార్యాలయంలో గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రం అందజేశారు. అపరకర్మలు చేసుకునేందుకు భవనం ఏర్పాటు చేయాలని, దేవాలయాల కమిటీల్లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని డైరెక్టరుగా నియమించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే వీటిని నెరవేర్చేందుకు కృషిచేస్తామని భరత్‌కుమార్ తెలిపారు.

ఘనంగా మేడే నిర్వహించాలి

అనకాపల్లి: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను కాలరాసిందని, బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గుర్తిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, వి.వి.శ్రీనివాసరావు, రొంగలి రాము, రామకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలి



విజయరామరాజుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మలసాల భరత్‌కుమార్



కశింకోటలో మాజీ సైనికులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌కుమార్

- ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్

అనకాపల్లి: అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో చేసిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు. స్థానిక 82వ వార్డు పరిధి విజయరామరాజుపేటలో వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జానకీరామరాజు దంపతులు ఆధ్వర్యంలో ఆదివారం గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు అక్కడే ఉన్న గణపతి ఆలయంలో భరత్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్ని ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌కు హారతులు ఇచ్చి దీవించారు. అనంతరం గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, ఎన్టీఆర్ ఆస్పత్రి డైరెక్టర్లు జి.రామ్మూర్తి, మూనూరు శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు పలకా సత్యనారాయణ, ఉగ్గిన శ్రీను, నర్సింగరావు, అప్పికొండ వెంకటరావు, ఆడారి శ్రీనివాసరావు, పసుపులేటి అప్పారావు, దాడి గణేష్, రెడ్డి చంటి, ఆడారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మపాల: పట్టణంలో 84వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో గొల్లవీధి నుంచి కరణాల వీధి, బొగ్గరపు వీధిలో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ ముమ్మరంగా ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా భరత్ వెంట నడిచేందుకు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. మహిళలు, పార్టీ కార్యకర్తలు భరత్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా భరత్‌కుమార్ గడప గడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎంపీగా బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉమ్మిన పైడిరాజు, పిల్లల శివఅప్పారావు, చింతలపూడి వాసు, అవుపాటి మల్లేష్, శేఖర్, మంత్రి బాబు, కె.పి. సతీష్, శ్రీధరాల మనోజ్, గాడి మాధురినాయుడు, దిమిలి సత్తిబాబు, షఫీ పాల్గొన్నారు.

కశింకోట: మండలంలోని అచ్చెర్లలో ఆదివారం ఉపాధి హామీ పథకం కూలీలతో ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అనకాపల్లి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, మండల పార్టీ సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, పార్టీ మండలాధ్యక్షుడు మలసాల కిషోర్, సర్పంచ్ నిమ్మదల సోమేశ్వరరావు, ఉప సర్పంచ్ దాడి శ్రీను, పార్టీ నాయకులు నిమ్మదల రమేష్‌నాయుడు, నిమ్మదల నాగేశ్వరరావు, నిమ్మదల రామసూరి, పి.రాజు, గమిని నాగేశ్వరరావు, సైనంశెట్టి ప్రకాశరావు, కొలగాని ప్రకాష్, భీమవరపు శేషు, బొడ్డేడ చిరంజీవి, పెనుపోతల రమణ పాల్గొన్నారు. మాజీ సైనికుల సమస్యలు పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు. కశింకోటలోని స్టేట్‌బ్యాంకు వద్ద ఉన్న ప్రైవేటు కల్యాణ మండపంలో మాజీ సైనికులు, వారి కుటుంబాలతో ఆదివారం రాత్రి మమేకమయ్యారు. మాజీ సైనికులను సన్మానించారు.

అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

అనకాపల్లి: ఉత్తరాంధ్ర ఇలవేల్పు గవరపాలెం నూకాంబిక అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. కొత్త అమావాస్య జాతర మూడో ఆదివారం సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి, బాలాలయంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది భక్తులు తమ ఇళ్ల వద్ద శనివారం రాత్రంతా అమ్మవారి పాట నిర్వహించి, కాలినడకన ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో వంటలు చేసుకుని, అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. క్యూకాంప్లెక్స్‌లన్నీ నిండిపోవడంతో ఆలయ రహదారిపై భక్తులు బారులుతీరారు. భక్తులకు పలు స్వచ్ఛంద, సేవాసంస్థల సభ్యులు ఉచితంగా మజ్జిగ, తాగునీరు, అమ్మవారి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.సుజాత మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఎన్నికల నిబంధనలను పాటిస్తూ తమ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని వృద్ధులు, గర్భిణులకు అమ్మవారి దర్శనానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. క్యూలైన్లలో భక్తులతో ఆమె మాట్లాడారు. పట్టణ, ట్రాఫిక్ సీఐలు జి.శంకరరావు, పైడపునాయుడు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయం ఈవో బండారు ప్రసాద్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

చలివేంద్రం ప్రారంభం



గవర్ల అనకాపల్లిలో చలివేంద్రం ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మునగపాక: మండలంలోని తోటాడ పంచాయతీ గవర్ల అనకాపల్లిలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ దొడ్డి మంగవేణి భర్త కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయన్నారు. ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు షేక్ ఇస్మాయిల్, మళ్ల ఈశ్వరరావు, కాండ్రేగుల శేషు తదితరులు పాల్గొన్నారు.